THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్, నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 115 • హైదరాబాద్ 1965 మే 3 సోమవారం 4 పేజీలు 7 పైసలు స్థాపితం: 1926 రి. నెం H 92

ఏజంట్లు కావలెను

ఈ క్రింది స్థలాలలో గోలకొండ పత్రికను వారి స్వంత బాధ్యతలపై విక్రయించుటకు ఏజంట్లు కావలయును.

1. సుల్తానాబాద్ 3. బోథ్ 5. మంచిర్యాల
2. ఆదిలాబాద్ 4. ఇచ్చోడ 6. నర్సాపూర్

సర్క్యులేషన్ మేనేజరు

వివాహభోజనమా, వికార భోజనమా!

హైదరాబాద్, మే 2

గత శుక్రవారం రాత్రి ఒక వివాహపు విందులో పాల్గొన్న దాదాపు 100మంది అకస్మాత్తుగా అనారోగ్యపాలయినారు. వారిలో వధువు, పెళ్ళి వారు కూడా ఉన్నారు. ఈ విందు భోజనం తిన్న వారు ఆరాత్రి చాలాసార్లు వాంతులు చేసుకొన్నారు. వంటకాల్లో పుచ్చిపోయిన సుగంధ ద్రవ్యాలు (ఇలాచీలు, లవంగాలు, కాలు వగైరా) వాడినందున ఇలా సంభవించినట్లు భావించబడింది. గత వారములోనే ఇటువంటి సంఘటన మరోటి జరిగింది. 40మంది వివాహభోజనం అరగించి అనారోగ్యంపాలైన సంఘటన అది.

రాన్-కచ్‌లో జనపరినాటస్థితి సాధించాలని బ్రిటిష్ ప్రతిపాదన

యుద్ధవిరమణకైఇండియాపాకిస్తాన్లమధ్యమధ్యవర్తిత్వం

కరాచి, మే 2

కచ్‌లోని రాన్ ప్రాంతమందు యుద్ధవిరమణ సాధనకు భారత ప్రభుత్వ దృక్పథాన్ని స్పష్టపరచడానికై ఇక్కడి నుండి బ్రిటిష్ హైకమీషనర్ సర్ మారిస్ జేమ్స్ రావల్పిండికి వెళ్ళినట్లు అధికారరీత్యా తెలుపబడింది. ఉభయదేశాలలోని బ్రిటిష్ హైకమీషనరు ఉభయప్రభుత్వాల మధ్య యుద్ధ విరమణకయి చర్చలకు ప్రాతిపదిక ఏర్పరచేందుకు భేదాభిప్రాయాల పరిష్కారం నిమిత్తం కృషిసాగిస్తున్నారు.

అత్యవసరసమాలోచనలు ప్రస్తుతం సాగుతున్నాయనీ ఆ వివరాలు పత్రికలకు ఎక్కడము పత్రికల వ్యాఖ్యల ద్వారా ఆ కృషికిఅంతరాయాలు ఏర్పడడము అభిలషణీయం కాదని సర్ మారిస్ జేమ్స్ అన్నాడు.

బ్రిటిష్ ప్రధాని హెరాల్డు విల్సన్ ప్రతిపాదించిన శాంతి సంప్రదింపులకు షరతుగా రాన్ ప్రాంతము నుండి సైన్యాన్ని ఉపసంహరించడం ఈ సంవత్సరం జనవరి 1 నాటి స్థితిని సాధించడము సూచించినట్లు తెలుస్తున్నది.

సర్ మారిస్ నిన్నటి ఢిల్లీ నుండి వచ్చాడు. ఢిల్లీలో ఆతడు బ్రిటిష్ హైకమీషనర్ జాన్ ఫ్రీమన్‌తో భారత దృక్పథాన్నిగురించి చర్చలు జరిపారు. ఆగ్నేయాశియాలో సంధి సమాఖ్య సమావేశానికై వెళ్ళిన పాక్ విదేశాంగమంత్రి భుట్టోకు ఈ చర్చలా ధారుగా సర్ మారిస్ సందేశం పంపించాడు.

కచ్-సింధు సరిహద్దు వివాదాన్ని గురించి భుట్టో బ్రిటిష్ ప్రధానితోను ఇతర నాయకులతోను చర్చిస్తాడని భావించబడుతున్నది.

నిన్న న్యూఢిల్లీచేరిన బ్రిటిష్ ప్రత్యేకదూత పాట్రిక్ గార్డన్ వాకర్ నేడు ఢిల్లీలో విదేశాంగ వ్యవహారాల డిప్యూటీమంత్రి శ్రీ దినేశ్‌సింగ్‌ను కలిశాడు. రేపు ఆతడు ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రిని కలుస్తాడని తెలుస్తున్నది.

కచ్ సింధు సరిహద్దు పోరాటంలో స్తబ్దత

యు. ఎస్. సైనిక పరిశీలకులచే పాక్ సైనికులు వాడిన ఆయుధాల పరిశీలన

రాన్ ఆఫ్ కచ్, మే 2

నిన్న మధ్యాహ్నంనుండి కచ్‌సింధు సరిహద్దులో కాల్పులేమి సాగలేదు. నిన్నసాయంత్రం పాక్ విమాన దళ విమానాలు రెండు సరిహద్దు వెంట భారత భూభాగంలోకి వచ్చి వెళ్ళిపోయాయి. ఈ విమానాల రాకతో పాటు సహజంగా పాకిస్తాన్ ప్రారంభించే కాల్పులు నిన్న కానరాలేదు.

నిన్నమధ్యాహ్నానికిముందు సర్దార్ చౌకీపై పాకిస్తాన్ దళాలు కాల్పులు జరిపాయి. కొన్ని పాకిస్తాన్ టాంకులు గూడా ఈవిభాగంలో కన్పించాయి. భారతసైన్యం పాక్ కాల్పులకు ప్రతిగా కాల్పులు రెండుగంటలసేపు జరిపింది. అకస్మాత్తుపాకిస్తాన్ సైనికులు కాల్పులమానారు.

తాను మాత్రమే కాదనీ భారత దేశంగూడా ఈ పోరాటంలో అమెరికా సప్లయి చేసిన ఆయుధ సామాగ్రిని వాడుతున్నదనే పాక్ ఆరోపణలోని యథార్థాన్ని పరిశీలించడానికి యునైటెడ్ స్టేట్సు సైనిక సహాయ బృందానికి చెందిన బ్రిగేడియర్ జనరల్ టిబ్బెట్స్ కర్నల్ విలియమ్స్ పోరాటం జరుగుతున్న కచ్ సరిహద్దులోని అగ్రభాగాల దర్శించారు. సరిహద్దుకు పదిహేనుమైళ్ళ దూరంలోగల ధర్మశాలలో ఈఅమెరికన్ అధికారులకు పాకిస్తాన్ సైనికులు అమెరికా ఇచ్చిన పాటక టాంకుల నుండి ప్రేల్చిన 90 ఎం.ఎం. షెల్‌ల బర్రెలను చూపించారు.

పాకిస్తాన్ తమదేశం సరఫరా చేసిన ఆయుధ సామాగ్రిని వాడుతున్నటులు యు.ఎస్. పరిశీలకులు గ్రహించారని తెలుస్తున్నది.

లాటిన్ అమెరికన్ దేశాల్లో అమెరికాకు చుక్కెదురు

పెరూ, వెనిజులదేశాల విమర్శ

వాషింగ్టన్, మే 2

లాటిన్-అమెరికన్ దేశాల్లో అమెరికా మితరాజ్యాల్లో సహితం డొమినికన్ రిపబ్లిక్‌లో అమెరికాసైన్యాలను పంపించటాన్ని గురించి వ్యతిరేక అభిప్రాయం వ్యక్తమైంది.

వెనిజులాదేశ రాయబారి ఇక్కడ మాట్లాడుతూ ఒ.ఎ.ఎస్. సంస్థ నిబంధనలకు వ్యతిరేకంగా అమెరికా వాలుగు వేలమంది సైనికులనుపంపింది. కాబట్టి ఆ సంస్థసమావేశాన్ని వెంటనే పిలువాలని కోరారు. పెరూ దేశంకూడా ఈ చర్యను విమర్శించింది.

అయితే ఎల్లిస్ వార్డు బంకర్ మాట్లాడుతూ అమెరికా జోక్యం చేసుకోవటం అవసరమని వాదించారు.

భద్రతాసమితి సమావేశం పిలవాలనే సోవియట్ ప్రతిపాదనపై జాన్సన్ ప్రతినిధి ఎట్టి వ్యాఖ్యానమూ చేయలేదు.

డొమినికన్ రిపబ్లిక్‌పై అమెరికా దాడి

సమితి చర్చించాలని రష్యా సూచన

న్యూయార్క్, మే 2

డొమినికన్ రిపబ్లిక్‌పై అమెరికా దురాక్రమణ చేయటాన్ని చర్చించటానికి భద్రతామండలిని అత్యవసరంగా పిలవాలని సోవియట్ యూనియన్ నిన్న కోరింది.

షేకబ్దుల్లా ఇండియాకు తిరిగి వస్తాడట

న్యూఢిల్లీ, మే 2

కొద్దిరోజుల్లో షేకబ్దుల్లా భారత దేశం తిరిగి వస్తున్నాడని యిక్కడికి సమాచార మందినది. మొన్నటితో ఈతని పాస్‌పోర్టు కాలపరిమితిపూర్తి అయినా ఈతను మదీనావెళ్ళి రావడానికి భారత ప్రభుత్వం మరికొంత వ్యవధిని ఇచ్చింది.

భారత దేశం దురాక్రమణ చేసిందట!

సియాటో సమావేశంలో ఫిర్యాదు చేస్తానని భుట్టో బెదిరింపు

కరాచి, మే 2

లండన్‌లో వచ్చే మంగళవారం నాడు ప్రారంభమయ్యే సియాటో సమావేశంలో కచ్ సరిహద్దుల్లో భారతప్రభుత్వ "దురాక్రమణ చర్య"గురించి చర్చకు తీసుకొనివస్తానని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో అన్నట్లు తెలుస్తుంది.

సిక్కిం- టిబెట్ సరిహద్దు ఘర్షణ

వార్త నిరాధారమనిఅధికారుల ఖండన

గాంగ్‌టక్, మే 2

సిక్కిం- టిబెటు సరిహద్దులలో ఏప్రిల్ 26, 27 తేదీలలో సైనిక సంఘర్షణ జరిగినట్లు కొన్ని భారతీయ పత్రికలలోను బ్రిటిష్ పత్రికలలోను వెల్వడిన వార్తలు పూర్తిగా నిరాధారాలనీ ఊహాగానాలనీ యిక్కడి అధికారవర్గాలు ఖండించాయి.

ముగ్గురు అతివాదకమ్యూనిస్టుల అరెస్టు

అకోలా, మే 2

నేటి తెల్లవారు జామున అకోలా నగరములో ముగ్గురు అతివాద కమ్యూనిస్టు కార్యకర్తలు నిర్బంధంలోకి తీసుకోబడ్డారు.

భారత్-పాకిస్తాన్ వివాదంలో అమెరికా అననుకూల వైఖరి

మనం పాఠంనేర్చుకోవాలని శ్రీమతిఇందిరాగాంధి

న్యూఢిల్లీ, మే 2

పాకిస్తాన్ అమెరికా ఆయుధాలను భారతదేశానికి వ్యతిరేకముగా ఉపయోగించిన పక్షంలో తాను భారతదేశంవైపే వుంటామని అమెరికా చేసిన వాగ్దానాన్ని సరకు చేయకుండా ఉన్నందువల్ల ఆర్థికంగా, సైనికంగా మనం స్వయంకృషి మీదనే ఆధారపడాలనే అభిప్రాయం ఏర్పడిందని, కేంద్ర సమాచార మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న యిక్కడ ఒక సభలో అన్నారు.

ప్రజలు అప్రమత్తులుగా వుండరాదని, చైనా దాడిదినాలలో చూపిన వజ్రసంకల్పాన్ని ప్రదర్శించాలని, అలా ప్రదర్శించినపుడే మన ప్రాంతీయ సమగ్రతను రక్షించుకోగలమని ఆమె అన్నారు.

ఇద్దరు పాకిస్తానీ గూఢచారుల అరెస్టు

కలకత్తా, మే 2

ఇక్కడకు ఉత్తరంగా వున్న బరసాత్‌లో ఇద్దరు వ్యక్తుల వద్ద కొన్ని ప్రాంతాల ఉనికిని తెలియచేసే మ్యాపులుండటముతో అనుమానించి పోలీసులు ఇద్దరిని నిన్న అరెస్టుచేశారు.

పాకిస్తాన్ గూఢచారులనే అనుమానంతో డిఫెన్సుఆఫ్ ఇండియా రూల్సు కింద అరెస్టుచేశారు.

5వేల మంది ప్రజల పాకిస్తాన్ వ్యతిరేక ప్రదర్శన

మండి (హిమాచలప్రదేశ్), మే 2

ఇక్కడకు 85మైళ్ళ దూరములో వున్న జోగిందర్‌నగర్‌లో 5వేల మంది ప్రజలు పాకిస్తాన్ వ్యతిరేక ప్రదర్శన చేశారు.

పాకిస్తాన్ దురాక్రమణను ఖండిస్తూ ప్రజలు అన్ని త్యాగాలకూ సన్నద్ధము కావాలని ప్రతిజ్ఞ తీసుకొన్నారు.

ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోవాలని ఒక తీర్మానంలో కోరారు.

మేనన కచ్ సరిహద్దుపై రాజ్యసభ చర్చ

న్యూఢిల్లీ, మే 2

రేపు సోమవారం మే 3న కచ్ సరిహద్దుసమస్యపై ఈ రాజ్యసభ చర్చ ప్రారంభిస్తుందనీ, ప్రధానిశాస్త్రి ఆ విషయమై ఒకతీర్మానం తేనున్నారని తెలుస్తున్నది.

పాక్ ఆయుధ కేంద్రం దగ్ధం

కచ్ సరిహద్దులనుండి, మే 2

పెద్దపెట్టున దాడిచేయడానికి వీలుగా పాకిస్తాన్ సేనలు కూడబెట్టిన ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్న కేంద్రం బియర్బెటు దక్షిణ చివరనుండి నిన్న మనసేనలు కావించిన శతఘ్ని కాల్పులకు దగ్ధమయిపోయింది.

ఈ ఘోరనష్టం పాకిస్తాని సేనలు ఊహించినది కాదు. ఈ కాల్పులకు భీతిల్లి పాక్ సేనలు వెనుకకు పరుగులు తీశాయి. వది పాకిస్తానీ సేనా శకటాలు కూడా ఉత్తరదిశగా వెనుకకు వెళ్ళిపోయాయి. ఈ పరిస్థితిలో సరిహద్దులలోకి విమానములో వెళ్ళిన కొందరు భారతీయ విలేఖరులకు ఈ శుభవార్త అందజేయబడింది. బియర్బెట్ మెట్ట ప్రదేశం నుండి భారతసేనలు నిన్న కాల్పులు జరిపి పాకిస్తాన్ తుపాకి స్థావరాల్ని కొన్నింటిని ధ్వంసము చేసింది.

భోపాల్ నగరంలో ప్రేలుళ్లు

ఒకస్త్రీ, ఇద్దరుపిల్లల దుర్మరణం

భోపాల్, మే 2

నిన్నఉదయం భోపాల్ నగరంలో చాలా రద్దీగావుండే వ్యాపార ప్రాంతములో ఒకపాపులో నిలువచేసిన బాణాసంచా సామానులకు నిప్పంటుకొని పెద్దశబ్దముతో ప్రేలుళ్లు సంభవించిన ఫలితముగా ఒకస్త్రీ, ఇద్దరు బాలికలు వెంటనే మరణించారు. మరో ముగ్గురికి బాగా కాలిపోయింది.

ఈదుర్ఘటనలో చనిపోయిన వారంతా ఆ పాపు యజమానికి సంబంధించిన వారే.

అయితే యజమాని మాత్రం కనుచూపు వాసిలో ఈ ప్రమాదం నుంచి తప్పించుకోగలిగాడు.

ఈపాపు వెనుక ప్రాంతములో గల ఒకపాయ్యిలో నుంచి లేచిన నిప్పురవ్వలువడి ఈసామానులు అంటుకొని ప్రేలాయని పోలీసులు అన్నారు.

నిర్వాసులపై కాల్పులు

ఇద్దరి మరణం, ఎనిమిది మందికి గాయాలు

రాయపూర్, మే 2

నిన్న మధ్యాహ్నము నిర్వాసితులగుంపు ఒకటి ఇక్కడికి 9 మైళ్ళదూరములో వున్న మనని ర్వాసితుల క్యాంపు అధికారి కార్యాలయంపై దాడిజరపబోయినపుడు పోలీసులు రాతిచార్జి టియర్ గ్యాస్ దేనిన పరిస్థితులు అదుపులోకి రాకపోగా కాల్పులుచేయాల్సి వచ్చింది. ఇద్దరు చనిపోగా, ఎనిమిది మంది గాయపడ్డారు.

18 మంది పోలీసులు, క్యాంపు అధికారికూడా గాయపడ్డారు. ఈగుంపు అధికారి కార్యాలయము తాలూకు తలుపులు బద్దలుగొట్టారని చెప్పబడుతుంది.

144 సెక్షన్‌ను వెంటనే ప్రయోగించి పోలీసు కాపాలా పెట్టారు. పరిస్థితి అదుపులోకి తీసుకొని రాబడింది.

గోవా ముఖ్యమంత్రి రాజీనామాను కోరుతూ నిరాహారదీక్ష

పాంజిమ్, మే 2

గోవా ముఖ్యమంత్రి దయానంద్ బి. బాందోడ్కర్ రాజీనామా యివ్వాలని కోరుతూ మహారాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు యస్. జి. పి. అర్జైడే కాలనిర్ణయములేని నిరాహార దీక్షను జూనాడు.

కచ్ వివాదంలో లొంగుబాటును చూపరాదు

ప్రధానికి కొందరు ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 2

కచ్ సరిహద్దులో తాను ఆక్రమించుకున్న కంజర్‌కోటను పాకిస్తాన్ ఖాళీచేయనిది భారతదేశం యుద్ధవిరమణకు అంగీకరింపబోదని ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రి పార్లమెంటులోని కొన్ని వర్గాల నాయకులకు స్పష్టంచేశారని తెలుస్తున్నది

కచ్-సింధు సరిహద్దు వివాదంలో భారతదేశం మెత్తని వైఖరిని ప్రదర్శించగూడదని ఎన్. సి. ఛటర్జీ, యు. ఎం. త్రివేది, ఫ్రాంక్ అంథోని, రఘువాహ్‌సింగ్ ప్రధానిని కలిసి విన్నవించారు. కచ్ వివాదంలో లొంగుబాటు తత్వాన్ని ప్రదర్శించగూడదని కొన్ని మిత్రదేశాలు దౌత్య స్థాయిలో పోరాట విరమణకు చేస్తున్న ప్రయత్నాల గూర్చి వీరు తమ అభిప్రాయాల ప్రధానికి తెలిపారు. మనదేశ గౌరవ ప్రతిష్ఠలకు భంగాన్ని కల్గించరాదన్నారు.

గ్రామాలకు జీవిత భీమా సంస్థ కార్యకలాపాల విస్తరణ

"జీవనప్రకాష్" భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

(మా విలేఖరి)

హైదరాబాదు, మే 2

ప్రభుత్వభీమాసంస్థ తన ఆర్థిక సహాయతాకార్యకలాపాల్ని గ్రామీణరంగంలో ఇతోధికంగా విస్తరింపచేయాలని నేడు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇక్కడ భీమా సంస్థ నూతనభవనం "జీవన ప్రకాష్"లకు ప్రారంభోత్సవముచేస్తూ సూచించారు.

పట్టణాలలో అభివృద్ధికార్యకలాపాలను ముఖ్యముగా నూతన గృహనిర్మాణానికి, మురుగు కాల్వపథకాలకు, కొత్తపరిశ్రమల స్థాపనలకు ధన సహాయం చేయటములో ప్రభుత్వ భీమాసంస్థ గణనీయమైన కృషి చేస్తున్నదని కాని ఇటువంటి ఋణాలకు గ్రామాలలో ఎంతో అవసరమున్నదని పంచాయతీరాజ్ కార్యకలాపాలకు ఆర్థిక సహాయమొసగించు విషయమై భీమాసంస్థఅధికారులు ఆలోచించాలని భీమావ్యాపారముకూడా గ్రామాల్లో ఎక్కువగా జరగడానికి రాష్ట్రప్రభుత్వము పూర్ణమయిన సహకారమివ్వగలదని శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో భీమా సంస్థ ఇచ్చిన ధనసహాయము పూర్తిగా వినియోగించబడిందని కావున ఇంకా ఎక్కువ సహాయమవసరమని భీమా సంస్థవంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు అర్హతలుకలిగియున్న స్థానిక ప్రజలు ప్రస్తుతమున్న సంఖ్యలలో కన్న ఎక్కువగా తీసుకోవాలని ఆయన అన్నారు.

జీవిత భీమా రంగంలోసంస్థ సాధించిన అభివృద్ధిని కొనియాడుతూ ముఖ్యమంత్రి గత సంవత్సరమునుండి నష్టపెట్టిన ఇతర భీమా రంగాలలో కూడ తనసమర్థతను చూపించి ప్రయివేటు కంపెనీలను మించిపోవాలన్న ఆశాభావం వెలిబుచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండు బదులు మూడు జోనల్ కార్యాలయాలుంటే బాగుండునన్న అభిప్రాయం వెలిబుచ్చారు.

అంతకుముందు రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి డాక్టరు లక్ష్మీనరసయ్య తమ అధ్యక్షోపన్యాసములో ప్రభుత్వ భీమా సంస్థ గ్రామీణ రంగంలో వ్యాపారదృష్ట్యా, సహకారమొసగించే దృష్ట్యా ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని, ప్రస్తుత ము ధనం లేని కారణంగా కుటుంబాలకు ఋణాలివ్వాలని, త్వరలోనే నెలకొల్పబడనున్న పంచాయతీరాజ్ ఫయినాన్స్ కార్పొరేషన్‌లో పెట్టుబడిపెట్టాలని, ప్రభుత్వ గ్యారంటీ ఉండడము మూలాన ఈ పెట్టుబడి సురక్షితంగా ఉండగలదని హామీ ఇచ్చారు.

దక్షిణ ప్రాంతము మేనేజరు శ్రీ జి. హెచ్. ఠాకూర్ తమ స్వాగతోపన్యాసములో హైదరాబాదు జోనల్ ఆఫీసు 1956లో తెలంగాణా, రాయలసీమ; మయిసూరు రాష్ట్రాల నుండి 80,000 చదరపుమైళ్ల ప్రాంతంలోని రెండుకోట్ల ప్రజల అవసరాలు తీర్చుటకయి ఏర్పరచబడిందని, ప్రభుత్వ భీమాసంస్థ భీమా వ్యాపారాన్ని మారుమూల గ్రామాలకు కూడ విస్తరింపచేసిందని, గత సంవత్సరము 25 కోట్ల రూపాయల లాభం సంపాదించిందని, దేశపరిస్థితులు చక్కబడుతూన్నకొద్దీ భీమా వ్యాపారము అభివృద్ధి చెందగలదని, ఈడివిజన్‌లోసగటుపాలసీమొత్తం గత ఆరేళ్ళలో రూ. 3,860 నుండి రూ. 5,400లకు పెరిగిందని, పాలసీ హోల్డర్‌ల సంఖ్య 69,868 నుండి 228,468కి పెరిగిందని తెలిపారు.

డివిజనల్ మేనేజరు శ్రీ బి. రామచందన సమర్పణతో సభ ముగిసింది.

ఖిలాయ్‌లో కార్మిక నాయకుని నిరాహార దీక్ష

రాయ్‌పూర్, మే 2

ఖిలాయి స్టీల్ మజ్దూర్ సభ అధ్యక్షుడు శ్రీ సుధీర్‌కుమార్ ముఖర్జీ నిరవధికంగా నిరాహార దీక్ష ప్రారంభించారు.

ఖిలాయి కర్మాగారం వద్ద నిన్న ప్రారంభించిన నిరాహార దీక్ష కేంద్ర కార్మికచట్టాలు ఖిలాయ్‌లో అమలు పరచాలనీ, కరువు భత్యాన్ని జీవన వ్యయ సూచికతో ముడిపెట్టాలని, ఖిలాయ్ వ్యవహారాల పరిశీలనకు లోకసభా సభ్యులతో కూడిన ఒక పరిశీలన సంఘాన్ని నియమించాలని కోరటం కోసమేనని తెలియచేశారు.

తన నిరశనదీక్షవల్ల ఖిలాయ్ కర్మాగారంలో సాగే రక్షణావసరాల ఉత్పత్తులేమీ దెబ్బ తినబోవని శ్రీ సుధీర్ కుమార్ ముఖర్జీ అన్నారు.

ఖిలాయ్ జనరల్ మేనేజర్ శ్రీ ఇంద్రజీత్‌సింగ్ ఈ నిరాహార దీక్ష న్యాయమైనది కాదన్నారు. వేతన నిర్ణాయక సంఘం నివేదిక త్వరలో ప్రచురింపబడనున్నదని రిజెంటు మెంటుగాని, ప్రతీకార చర్యలుగానీ ఏమీలేవనీ ఆయన తెలిపారు. మిగిలిన చిన్న డిమాండ్లన్నీ మేనేజిమెంటుకు, గుర్తింపబడిన ఐ. ఎన్. టి. యు. సి. యూనియన్‌కు మధ్య సంప్రదింపుల్లో ఉన్నాయన్నారు.

'నవ సమాజ స్థాపన కోసం యువకులు కృషి చేయాలి'

—శ్రీమతి విజయలక్ష్మి పండిత్ ఉద్ఘాటన

పాట్నా, మే 2

దేశంలోని యువకులు పాత పద్ధతులపై తిరుగుబాటు లేవదీసి మన సంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్నిపునికిపుచ్చుకొని కాలపరీక్షకు నిలిచే నూతన సమాజ స్థాపన చేయవలసిదని పార్లమెంటు సభ్యులు శ్రీమతి విజయలక్ష్మి పండిత్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

స్థానిక కాంగ్రెసు కార్యకర్తలు నూతనముగా ప్రారంభించిన "స్టడీ సర్కిల్"లో మాట్లాడుతూ ఈనూతన సమాజ పునాదులకోసం ప్రధముగా యువకులు దేశసమస్యలపట్ల దేశ ప్రజలకు తగినంత పరిజ్ఞానం పుంజేందుకు కృషిచేయాలని ఆమె అన్నారు.

మనకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినా, ఆర్థిక-సాంఘిక స్వాతంత్ర్యం రాలేదు. ఈ స్వాతంత్ర్యంకోసం నవ సమాజ స్థాపనద్వారా నూతన భావాలను వెదజల్లి, నూతన పరిష్కార మార్గాలతో దేశాన్ని సుభిక్షం చేయాలని శ్రీమతి పండిత్ కోరారు.

దేశంలో మహిళలు ముందుకు వచ్చి పురుషులతో పాటు కృషి చేసి ఆదర్శవంతమైన సమాజంలో భాగం పంచుకోవలసిదనిఆమె వక్కాణించారు

ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక-సాంఘిక పునర్నిర్మాణ కార్యకలాపాలకు ప్రజలు కావలసినంత సహకారమివ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

యుద్ధమేవస్తేతాడో పేడో తేల్చగలం

పాకిస్తాన్ దురాక్రమణను ప్రస్తావించి కాంగ్రెస్ అధ్యక్షుని అభిభాషణ

వెల్లూరు, మే 2

సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోడానికి భారతదేశం ఎప్పుడూ శాంతియుత సంప్రదింపుల విధానాలనే అనుసరిస్తుందనీ అయితేపాకిస్తాన్ మితిమీరి యుద్ధాన్నే తెచ్చిపెడితే ఇండియా తాడో పేడో తేల్చుకొంటుందనీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు ఇక్కడ అన్నారు.

శాంతిసాధన ఏఒక పక్షమో కృషి చేస్తే లభించేదికాదని ఆయన ప్రస్తావించారు.

పోలూరు అనుచోట పంచాయతి కమిటీ తరకు సమర్పించిన సన్మానపత్రానికి జవాబిస్తూ శ్రీ కామరాజ్ పాకిస్తానీయులు తాము భారతదేశం మీదనే దురాక్రమణ చేయగలమన్న ధీమాతో ఉన్నట్లయితే వారి ధీమా భ్రమగా పరిణమించగలదన్నారు. దురాక్రమణకెక్కడనైనా ఎదుర్కొని దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించగల సత్తా భారతరక్షణ దళాలకు ఉన్నదని ఆయన ప్రస్తావించారు.

పంచాయతుల అధ్యక్షులు, పంచాయతి యూనియన్‌ల కార్యకర్తలు నేరుగా ప్రజలనుండి ఎన్నుకోబడాలనీ జనరల్ ఎన్నికల పద్ధతిని ఈ ఎన్నికలు జరిపించేట్లు ఇప్పటి పంచాయత్ చట్టాన్ని సవరించాలనీ కూడా ఆయన ఈప్రసంగంలో తెలిపారు.

తిరుపతిలో ప్రత్యేక ప్రకృతి వైద్య కేంద్రం

తిరుపతి, మే 2

తిరుపతిలో ఒక ప్రత్యేక ప్రకృతి వైద్యకేంద్రం 5 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేయబడనున్నట్లు గత శుక్రవారమునాడు సర్వోదయనాయకుడు శ్రీ ప్రభాకర్ జీ తెలియజేశారు

తిరుపతి కొండలమీద అనేక వనమూలికలు దొరుకుతాయనీ కాగా ఇది ప్రకృతి వైద్య కేంద్రానికి అనువయిన స్థానమనీ ఆయన ప్రస్తావించారు ఈ కేంద్రం ఏ ఆసుపత్రికి అనుబంధింపబడదనీ సుశిక్షితులయిన సంస్కృత పండితులు నడుపుతారనీ ఆయన అన్నారు.

అఖిలభారత ప్రకృతి వైద్య పథకానికి శ్రీ ప్రభాకర్జీ నిర్వాహకులుగా ఉన్నారు 25 లక్షల ఖర్చుతో ప్రధాన హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిలోను ఒక ప్రకృతి వైద్యవిభాగంఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వంతలపెడుతున్నది.

బియ్యం ధర పెంచాలని వర్తకులు, అక్కరలేదని ప్రజా ప్రతినిధులు

కరీంనగర్‌లో ఆహార మంత్రికి విజ్ఞప్తులు

కరీంనగర్, మే 2

రాష్ట్ర ఆహారశాఖ మంత్రి శ్రీ ఎడ్లూరి బాపూరాంరెడ్డి కరీంనగర్ విచ్చేసిన సందర్భంగా స్థానిక ధాన్యం వర్తకులు మరియు ప్రతినిధులు సమావేశమై పాలిష్ చేయబడిన బియ్యం అమ్మకపు ధరను పెంచాల్సిందిగా కోరారు.

కరీంనగరం వర్తకుల పక్షమున వర్తక సంఘాధ్యక్షులు శ్రీ గౌరిశెట్టి వెంకటయ్య, శ్రీ లక్ష్మీదాస్ ప్రభృతులు తమ కోరికలోని పూర్వాపరాలను మంత్రికి విన్నవించారు. కిలో బియ్యం కిలో రూ. 46 లకు కొనుగోలు చేయవల్సి వస్తుందనీ, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మవలెనంటే నష్టం వస్తున్నదనీ కాబట్టి బియ్యం అమ్మకపు ధరను పెంచాల్సిందిగా కోరారు.

కరీంనగర్



హైదరాబాద్-ఎ

మంగళవారం 4 మే

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సు|ప్రభాతం, 6 40 అం-వా, 6-45 భక్తి రంజని (విజయవాడనుండి కేంద్రం), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనము (భక్తి పాటలు), 7-30 ఎ.కె.సి. నటరాజన్: క్లారినెట్, 7-45 ఎఫ్ సి. ఫావర్: తుమ్రీ, 8-00 అం-వా 8-15 విజయవాడ వలె 8-30 విజయవాడ వలె, 9-00 |పసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయవాడ నుండి కేంద్రం), 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-40 హిం-వా 1-50 తె-వా, 2-00 సుగం సంగీత, 2-10 ఉ-వా, 2-20 ఎస్.ఎస్. రతన్ అంకర్, 2-30 |పసార సమాప్తి.

సా: 6-00 స్థానిక |ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 |వస్తుశాంతం, 6-20 హైదరాబాద్ వి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వి వలె, 7-45 రేడియో వార్తావాహిని, 6-00 మీరు కోరిన పాటలు, 8-30 విశ్వ విద్యాలయాలకు, 8-55 వస్తుశాంతం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 జి. విజయలక్ష్మి, 10-00 .ఫ్.సి ఫావర్, జానకిఅయ్యర్ తుమ్రీ, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, |పసారసమాప్తి.

హైదరాబాద్-బి

89 42 మీ (3365 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 |పసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 |పసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

మ: 12.30 హైదరాబాద్ ఎ వలె, 2-10 ఎం. సరోజ, 2-30 |ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-30 |గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 |గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జానపద గేయములు, 7-45 హైదరాబాద్ ఎ వలె, 9-15 విశాల తరంగిణి: |వనితాశిక్షణ: శ్రీ విద్య- డా: ఎస్. శ్రీదేవితో పరిచయం, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-00 ఎమ్. సరోజ, 10-30 హైదరాబాదు ఎ వలె, 10-35 వాతావరణ సూచన, |పసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం, 7-30 దేవేంద్ర ముద్దేశ్వర్: వేణువు, 8-00 అం-వా, 8-15 |పాంజలి, 8-30 చావలి కృష్ణమూర్తి, 9-00 |పసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదు నుండి కేంద్రం), 1-00 వనితావాణి, 1-30 గానమధు, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 |వస్తుశాంతము (హైదరాబాదు నుండి కేంద్రం), 6-20 |గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 |గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఫిల్మ్ సంగీతము, 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి కేంద్రం). 8-00 |ప్రసార సమాప్తి.

వివిధ రకములలో ఆహ్లాదకరమైన ఐస్‌క్రీమ్

మా ప్రత్యేకత

శావయ్

రెస్టారెంట్ & బార్

(ఏర్ కండిషన్డు)

కోల్డు డ్రింక్ దొరుకును.

గన్‌ఫౌండ్రీ, ఫోన్: 35628. హైదరాబాద్.

గర్ల్స్ మల్టీపర్పస్ హయ్యర్ సెకండరీ స్కూల్

నారాయణగూడ, హైదరాబాద్-(ఆం|ప్ర)

ఈ పాఠశాలలో తమ బాలికల |ప్రవేశపెట్టవలసిన తల్లిదండ్రులు 0-50 న. పై. చెల్లించి రిజిస్ట్రేషన్ ఫారములు పూర్తిచేసి 20-6-1965 లోపు అందచేసి అభ్యర్థులపేర్లు రిజిష్టర్ చేయించుకోవలసినదిగా కోరుచున్నాము.

(సం) పి. నరసింహారెడ్డి

గౌరవ కార్యదర్శి.

మెదక్ జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతులు

సంగారెడ్డి, మే 2

మెదక్ జిల్లాలో జిల్లాకులవారి ఉత్తమ పంచాయతులుగా ఈ దిగువ |గ్రామాలు ఎన్నిక చేయబడ్డాయి:

కంది |గ్రామం (పటాన్‌చెరు తాలూకా) నాగధర్ (నారాయణఖేడ్ తాలూకా), బుచన్‌పల్లి (జహీరాబాద్ తాలూకా), సర్దానా (మెదక్ తాలూకా), చాందైపేట (రామాయంపేట తాలూకా), కొత్లాపూర్ (జోగిపేట తాలూకా), ఎలిమకన్న (నర్సాపూర్ తాలూకా) బడ్డివడగ (సిద్దిపేట తాలూకా), అచ్చంపేట (దుబ్బాక తాలూకా), తూప్రాన్ (గజ్వేల్ తాలూకా).

"పేరోల్ స్కీము" ద్వారా సక్రమ పొదుపు ఉద్యమం

హైదరాబాద్, మే 2

జాతీయ పొదుపు ఉద్యమములో భాగమైన "పేరోల్ సేవింగ్స్ స్కీము" పథకాన్ని అమలుచేయడానికి నిన్న హైదరాబాద్ కేంద్రీయ శిక్షణ సంస్థలోని అధికారులు, ఉపాధ్యాయులు ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

ఈ సంస్థ |ప్రిన్సిపాల్ శ్రీ జి. శ్రీపతి సమావేశానికి అధ్యక్షత వహించారు.

పొదుపు ఉద్యమం జిల్లావ్యవస్థాపకుడు శ్రీ ఎ సత్యనారాయణ |వివరిస్తూ పొదుపు ఉద్యమ అవశ్యకతను తెలిపారు. సక్రమంగా |పతివారు పొదుపుచేయాలి అంటే ముఖ్యముగా ఉద్యోగాలు తమ నెలసరి జీతంనుండే మదుపుపెడుతూ వుండడం మంచిదని, అందుకోసం పనిచేసే సంస్థ యజమాని సహకారంతో ఏనెలకానెల పేరోల్‌లో చేరి డబ్బు కూడాపెట్టడం మంచిదని ఆయన చెప్పారు. పొదుపుచేయడము ద్వారా దేశరక్షణ దళాలో, అభివృద్ధి కార్యక్రమాలకు మనం సహాయపడవచ్చునని వారు అన్నారు.

అంతకు పూర్వము శ్రీ జి. లక్ష్మీపతి |వివరిస్తూ తమ వ్యక్తిగత అత్యవసర పరిస్థితిని అదుకోడానికిఉద్యోగులు |పతినెలా పొదుపుచేయడం అవసరమని చెప్పారు.

సమావేశానంతరం 26 మందిఉద్యోగులు పేరోల్ పొదుపు పథకములో చేరారు.

కరాచీలోని |బిటిష్ హైకమిషనర్

కరాచి, మే 2

కచ్ సరిహద్దు వివాదంలో ఇండియా పాకిస్తాన్‌ల మధ్య శాంతిసాధనకుకృషి చేస్తున్న |బిటిష్ హైకమిషనర్ సర్ మోరిస్ జేమ్స్ న్యూఢిల్లీలో సంప్రదింపులు జరిపి ఇక్కడకు వచ్చారు. వీరు పాక్ విదేశాంగమంత్రి భుట్టోనుకలువగలరు.

"హమారాఘర్" చిత్రానికి అంతర్జాతీయ బహుమతి

బొంబాయి, మే 2

బొంబాయి నయాసంసార్ వారు చిత్రీకరించిన "హమారాఘర్" కు జకోస్లావేకియా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంవారు అంతర్జాతీయ జూరీ బహుమతి బహుకరించింది.

ఈ ఒక్క చిత్రాన్నే భారత|ప్రభుత్వము ఈ |ప్రదర్శనకు పంపింది.

ఉభయ కళలోపరి, 8-15 లలిత సంగీతము, 8-30 విశ్వ విద్యాలయాలకు (హైదరాబాదు నుండి కేంద్రం). 8-55 |వస్తుశాంతం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో, 9-25 విరామ సంగీతము, 9-30 రుక్మిణీ కళ్యాణం యక్షగానం రచన; ఆదిభట్ల నారాయణదాస్-సంప్రదాయ సంగీతం, నేతి లక్ష్మీనారాయణ భాగవతులు, 10-30 అం-వా, 10-35 వాతావరణసూచన, |ప్రసార సమాప్తి.

కరీంనగరం జిల్లా హెడ్మాస్టర్ల సమావేశం

కరీంనగర్, మే 2

ఇక్కడ మూడు రోజుల నుండి జరుగుతున్న కరీంనగర్ జిల్లా పరిషత్ పాఠశాలల |ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏప్రిల్ 27న ముగిసింది. ఈ సమావేశం కరీంనగర్ జిల్లా పరిషత్ ఆధ్వర్యాన జరిగింది.

పరిషత్ కమిటీ హాలులో జరిగిన ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జె చొక్కారావు అధ్యక్షత వహించారు.

ఏప్రిల్ 25న ఈ సమావేశానికి |సారంభోత్సవం చేస్తూ జిల్లా కలెక్టర్ శ్రీ డి. అరోరా |ప్రసంగించారు. విద్యార్థులలో |జాతీయాభిమాన విలువలను పెంపొందించాలని, పరిస్థితులకనుగుణముగా విద్యార్థులు మెలిగేటట్టు చూడాలని, వ్యక్తిగత సంఘాన్ని ప్రోత్సహించే విధముగా విద్యాబోధన సాగాలని ఆయన అన్నారు.

శ్రీ జె చొక్కారావు తమ అధ్యక్షోపన్యాసములో హెడ్మాస్టర్లు |వతి విద్యాసంవత్సరానికి ముందు పాఠశాల కార్యక్రమాన్ని నిర్ణయించుకొని పని చేయాలని దానికి తగినట్టు ఉపాధ్యాయుల సంఖ్య పెరిగేట్టు చూచుతామని చెప్పారు. వాలుగో |పణాళికలో క్రొత్త పాఠశాలలకు బదులువున్న పాఠశాలల అభివృద్ధికృషి జరుగుతుందని ఆయన చెల్లడించారు.

ప్రాంతీయ డిప్యూటీ విద్యాధికారి శ్రీ మిర్జా నర్ ఖరన్ అలీ కూడా ప్రసంగించారు. ఆ తరువాత రోజుల్లో డిప్యూటీ విద్యాధికారి శ్రీ వి. ఆదినారాయణ, జిల్లాపరిషత్ డిప్యూటీ విద్యా కార్యదర్శి శ్రీ కె. ఎ. నారాయణస్వామి, శ్రీ జోసెఫ్ ఐజాక్, డి. ఇ ఓ శ్రీ సుదర్శనాచారి ఉపన్యసించారు.

మంథెన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. రామకృష్ణారావు వందన సమర్పణ చేశారు.

రైతుల స్థాయిలో పొగాకు వివిధరకాల్లో విభజన

విజయవాడ, మే 2

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా కంచికచర్ల |గ్రామాలలోని కృష్ణాజిల్లా పొగాకు ఉత్పత్తి దారుల, క్యూరర్ల సహకార మార్కెటింగ్ సొసైటీ అధ్వర్యాన |ప్రభుత్వ మార్కెటింగు శాఖవారి సాంకేతిక నిపుణుల సహాయముతో రైతుల స్థాయిలోనే పొగాకును వివిధ |గేడుల |కింద విభజించే కార్యక్రమం |ప్రారంభమైంది.

ఈ పద్ధతివల్ల రైతుకు ఇంతకన్నా మెక్కువ లాభము గలగటమే కాక, కొనుగోలుదారు కూడా అతనికి కావల్సిన రకాన్ని సులువుగా కొనుక్కోవటానికి వీలవుతుంది.

"ఆగ్" మార్కువేసే పద్ధతి ఫిబ్రవరిలో |ప్రారంభించబడింది.

కర్నూల్ ఆసుపత్రి నుండి నేరస్తుని పరారి

కర్నూల్, మే 2

జి. వెంకటేశ్వర్లు పురఫ్ సచ్చిదానందం అనేవ్యక్తి 420 ఐ. పి. సి. సెక్షన్ క్రింద మోసంచేసిన నేరానికి గాను కర్నూలు అసిస్టెంటు సెషన్స్ జడ్జి మూడేళ్ల |శిక్ష శైలుశిక్ష విధించారు.

అతన్ని ఏదో జబ్బుచికిత్స కోసం స్థానిక ఆసుపత్రిలో చేర్చగా అతను 28-4-65 నాడు ఆసుపత్రి నుండి పరారిఅయ్యాడనీ తెలుస్తున్నది. అతనిపై 14 నేరాలు మోపబడినట్టు వుంది. ఆ నేరాల్లో చివరది అతను బెంగాల్ పట్ (మద్రాసు) అసిస్టెంటు సెషన్స్ జడ్జి శిక్షవిధించగా శైలుకు తీసుకువెడుతుండగా పోలీసుల నుండి తప్పించుకొని వెళ్ళాడనికూడా వుంది.

ఇండోనీసియాలోని విదేశీ సంస్థలు

ఈ సంవత్సరాంతంలోగా జాతీయం

జకార్తా, మే 2

ఈసంవత్సరంలోగా ఇండోనీసియాలోని అన్ని విదేశీ వాణిజ్య సంస్థలు జాతీయం చేయబడుతాయని ఇండోనీసియా ఉపప్రధాని డాక్టర్ లీకుల్ సాఫ్రి |వకటించారు.

ఇండోనీసియా పార్లమెంటు విదేశీ వ్యాపార సంస్థలన్నింటిని జాతీయం చేయడానికి నిర్ణయించినదని వీరు తెలిపారు. ఇండోనీసియాలో |బిటిష్ అమెరికన్ స్విస్ బెల్జియం జర్మన్ ఆస్ట్రేలియన్ మూడు కంపెనీలు తేయాకు రబ్బరు తోటలు కలవు.

హైదరాబాద్ హిందీ |ప్రచార సభ ప్రథమ ఫలితాలు

హైదరాబాద్, మే 2

గత మార్చిలో జరిగిన హిందీ |ప్రథమపరీక్షాఫలితాలు ఈ దిగువ ఇవ్వబడి వి:

మెరిట్ |ప్రకారం |ప్రథమ |శేణిలో జె లింగయ్యగుప్త జడ్ చర్ల |ప్రథమ |శేణిలో |ప్రథమ.

జాన్ సంజీవరావు శ్రీ |కాకుళం |ప్రథమ |శేణిలో ద్వితీయ.

మహ్మద్ జాఫర్ గోల్కొండ |ప్రథమ |శేణిలో తృతీయ.

|ప్రథమ |శేణి

116 32 46 333 40 43
46 47 55 69 71 78 90
408 11 14 58 81 85 93
572 95 650 51 64 65 66
75 76 93 835 36 47 51
52 931 1014 15 86 92 99
1107 13 16 32 55 61 85
86 92 99 1207 8 36 41
45 51 52 53 54 55 73 81
84 1306 7 20 21 32 33
36 42 1413 31 60 1575
80 85 94 99 1600 5 9 40
41 53 61 72 1805 8 51
64 67 2060 82 83 86 88
97 2109 26 43 46 50 51
54 2193 94 95 2200 1 4
10 11 21 25 41 55 57 84
86 2305 2423 33 35
2565 78 2747 48 50 51
54 59 60 89 2851 60 88
89 2922 28 31 32 3060
72 73 74 75 77 83 84 88
90 97 99 3105 62 69 71
76 80 82 83 3286 3326
37 52 54 96 3404 3559
60 63 64 66 77 78 84
3622 24 25 26 34 50 52
53 54 57 67 82 3719 66
3827 73 3923 30 64 90
91 94 95 96 99 4005 8
11 12 4137 38 39 55
61 67 70 4217 19 42 53
55 57 66 68 92 4314 43
44 51 56 57 62 64 81
4626 57 91 92 93 94 95
4702 9.

రెండవతరగతి

33 40 43 45 47 52 57
65 66 68 70 80 83 85
103 10 11 12 14 18 19
20 21 23 24 25
26 27 28 29 30 31
33 34 41 47 48 50
54 55 57 58 66 73 74 75
232 37 41 47 51 73 74
323 24 25 26 27 28 29
30 31 32 34 35 36 37 38
42 44 45 48 49 50 51 53
54 56 57 58 59 60 61 62
63 66 67 68 70 72 73 76
77 80 81 82 83 85 86 87
88 94 98 412 36 39 41
56 61 62 63 65 66 80 94
99 503 14 18 24 32 44
58 59 60 63 66 67 68 69
74 75 76 77 78 80 83
602 14 17 49 56 57 58
60 67 68 82 95 99 715
18 22 24 26 34 47 78 91
94 801 23 28 29 33 34
37 39 40 42 45 46 48 49
50 53 55 56 57 58 60 61
69 72 74 76 77 79 83 84
97 903 13 17 19 20 23
29 30 47 48 57 74 75 81
89 99 1005 6 13 17 19
21 22 24 35 37 38 39
44 76 77 81 85 87 90 91
93 94 95 96 98 1100 1 2
4 5 8 11 14 19 21 26 27
41 44 49 50 56 57 58 62
70 75 78 90 94 95 1203
5 6 25 27 31 43 46 47
50 57 58 59 64 67 74 79
82 83 87 90 98 1301 2 3
9 18 26 27 35 38 39 41
48 49 50 73 74 77 78 82
91 1404 5 6 7
8 9 10 11 12 14 17
18 28 29 30 30-ఎ,
32 34 36 45 46 47 48 57
58 59 61 63 64 65 66 67
71 82 86 88 89 91 92 93
98 99 1503 4 5 6 9 10 11
15 17 18 19 22 27 28 29
36 63 69 70 74 81 82 83
86 87 89 95 98 1601 2 3
7 8 22 26 35 38 39 42
45 47 52 55 57 58 63 67
70 73 74 1704 26 60 67
68 70 78 85 1807 10 22
27 44 46 49 55 62 63 66
71 72 73 74 76 84 85 87
89 92 98 1904 5 70
72 2021 29 31 34 45 49
54 57 59 61 64 65 66 68
72 75 76 79 80 85 89 94
2100 1 18 25 28 29 33
41 42 44 45 47 48 49 52
53 58 59 60 61 68 69 70
81 82 83 85 87 88 92 96
98 2205 6 7 20 22 23 27
28 31 34 36 39 40 42 43
46 54 58 59 66 83 85 87
91 2302 29 49 75 76 85
86 91 92 93 95 96 2400
1 3 8 9 24 51 53 56 72
80 81 83 89 94 95 2502
4 6 15 16 18 21 26 32
43 63 64 74 76 77 90 92
95 2600 1 29 30 32 59
95 2708 9 17 18 20 22
23 25 29 46 49 52 53
57 58 62 64 68 81 86 87
90 94 95 2840 43 50 54
55 56 57 58 61 72 94
2904 8 15 46 49
54 58 68 70 82
83 3006 64 69 71
78 80 85 86 92 94 95 96
98 3101 2 4 6 7 8 9 10
27 29 64 68 70 73 74 81
85 96 3232 34 38 40 42
48 63 77 79 80 3309 22
28 35 39 42 43 44 50 51
53 55 61 66 67 68 70 72
74 75 80 81 82 83 97
3400 1 2 3 6 7 10 12 14
20 23 24 25 26 55 82
3525 30 52 53 55 57 61
65 67 68 76 79 82 83 85
89 96 98 3600 10 12 14
30 31 33 51 59 61 62 63
64 69 73 3707 63 64 65
68 73 87 90 92 99 3811
15 24 40 68 3904 6 8 9
11 13 14 20 22 29 37 51
52 60 61 62 63 66 67 68
69 88 93 97 98 4000 1 2
3 4 9 15 16 21 25 31 32
33 38 51 71 72 4100 3 4
13 14 19 20 26 40 42 46
51 53 56 58 64 66 71 72
73 82 83 97 4204 8 13
14 16 18 20 21 22 23 25
27 48 51 52 56 58 67 72
75 78 84 85 86 87 93 95
97 4301 2 3 4 6 7 12 25
30 49 55 60 70 71 73 82
83 84 87 92 4412 23 28
32 42 44 51 61 72 86
4606 8 9 15 16 20 24 25
27 32 48 51 60 62 74 77
84 85 89 90 96 4708.

మూడవ తరగతి

1 2 3.7 8 9 10 11 12
13 22 26 29 32 35 38 39
41 42 44 46 48 49 51 53
54 55 58 62 63 64 67 71
72 73 74 75 76 77 78 79
81 82 84 86 89 90 91 94
95 96 101 2 8 9 15 17
22 35 36 38 39 42 43 44
45 49 51 52 56 67 70 71
77 79 81 82 83 84 85 87
89 90 91 92 95 96 97 99
200 13 14 15 17 18 19
20 21 22 23 24 26 27 28
30 31 33 34 35 36 38 39
40 42 43 44 45 46 48 49
50 55 53 54 55 56 57 59
60 62 63 64 65 66 67 68
69 70 71 72 77 81 85 89
91 93 96 97 99 300 2 4
5 6 7 9 11 12 13 14 15
16 17 18 19 20 21 22 39
41 52 64 65 74 75 84 89
92 93 95 407 9 10 32 33
34 35 37 38 42 44
45 46 47 48 49 53 54
55 57 59 60 67 68 69 70
71 72 73 74 77 78 82 84
86 87 88 89 90 97 98
501 2 4 5 6 7 11 12 15
16 17 20 21 22 23 26 27
28 29 30 31 34 36 38 41
46 54 55 56 61 62 64 65
71 73 79 81 82 98 99 600
3 4 9 10 11 12 13 15 16
19 20 21 24 25 26 27 28
29 30 31 35 36 37 39 43
44 52 53 54 55 59 61 69
70 71 72 73 79 81 83 91
92 94 96 97 704 5 7 8 9
10 11 12 13 14 19 20 21
23 25 27 28 29 32 35 41
43 44 48 49 53 57 62 64
67 68 69 74 76 82 83 84
85 86 87 89 92 93 96
800 6 11 12 13 20 25 30
31 32 38 41 43 44 54 70
71 78 86 87 88 89 96 98
99 900 4 6 8 10 15 18 21
24 26 27 35 36 37 38 40
42 44 45 46 49 51 52 53
55 56 58 60 64 68 70 71
72 73 76 77 78 79 80 83
86 87 88 90 92 94 96 97
1000 11 16 20 23 25 27
28 29 30 31 32 33 36 40
41 42 43 47 48 49 50 53
61 63 64 65 66 70 74 79
80 83 88 89 1106 10 12
15 17 24 28 29 35 36 38
45 46 47 53 54 59 64 65
68 72 73 74 81 82 83 87
88 89 96 97 98 1200 2 4
20 28 33 35 42 48 49 56
60 61 62 65 66 69 71 75
76 86 88 89 95 96 97 1312
13 14 17 30 40 46 54 64
66 83 85 86 87 89 92 94
96 1400 1 3 15 19 27 33
38 40 41 43 50 51 52 53
54 55 56-ఎ 62 70 72 73
76 80 83 84 87 94 95 96
1500 1 2 7 8 12 13 14 16
20 21 23 24 25 26 30 31
32 39 41 51 52 53 54 55
58 61 62 64 65 66 68 71
73 76 77 78 79 84 88 90
93 97 1606 12 19 20 21
24 31 32 33 36 37 44 49
50 56 62 64 76 77 78 81
84 95 97 98 99 1700 2 8
10 14 27 28 29 30 32 33
34 35 37 38 40 42 43 54
57 58 64 66 71 73 76 77
80 81 82 84 87 88 92 93
97 99 1800 3 4 6 9 11 12
13 14 16 17 18 19 20 21 24
30 32 35 36 37 40 43 45
50 52 53 54 69 70 77 78
79 80 81 82 86 90 91 94
95 96 1908 9 10 13 18
71 79 80 81 82 85 87 89
93 96 97 99 2004 8 9 10
12 16 17 18 20 23 24 25
26 27 28 30 35 36 37 40
43 44 46 47 48 51 53 55
58 62 63 78 81 87 91 92
95 98 2103 5 6 7 10 14
16 19 23 31 32 34 36 40
56 57 62 64 65 71 74 75
76 78 80 84 90 97 99
2202 3 8 14 15 16 17 18
19 26 33 35 45 49 51 56
60 72 75 76 78 81 82 93
94 98 2301 4 6 12 15 17
23 28 34 45 46 50 51 52
53 54 57 58 62 63 66 67
68 71 72 74 88 89 94 97
2402 4 5 6 7 10 26 28 30
31 34 36 38 42 45 48 52
55 60 61 66 71 73 75 79
84 85 86 90 91 98 2500
1 3 5 7 8 9 10 11 12 13
14 17 19 22 24 25 27 28
30 31 34 37 38 39 40 41
42 44 45 51 56 57 58 59
61 62 66 67 69 71 73 84
85 86 87 88 89 91 93 96
97 99 2602 3 4 12 26 27
28 31 57 58 61 62 63 64
66 70 78 88 90 92 93 94
96 97 99 2700 2 3 6 7 11
12 14 15 16 19 21 24 26
27 28 35 39 44 61 66 67
69 70 71 74 75 77 78 79
80 82 83 84 85 88 91 92
93 96 2804 6 16 17 21 24
27 29 30 37 38 41 42 44
45 46 47 48 49 52 53 59
62 64 66 67 70 71 73 74
75 76 78 79 81 82 83 86
87 90 92 95 97 98 99
2900 1 3 5 7 9 11 12 17
18 20 21 23 25 26 27 29
50 51 53 55 56 62 64 65
66 67 80 84 87 89 91 93
94 3007 8 11 19 20 22 28
33 37 57 58 59 61 65 68
70 76 81 82 89 3100 11
12 13 14 15 16 17 18 19
20 21 22 23 31 33 34 35
37 38 65 66 67 72 75 77
78 84 90 94 95 97 98
3206 8 10 13 31 33 37
39 41 49 50 51 52 54 55
57 58 61 64 65 68 69 71
73 74 78 81 82 83 84 85
87 88 92 94 97 98 99
3301 4 6 8 21 23 27 29
30 31 32 33 34 36 57 58
60 63 64 69 73 76 78 84
86 87 93 94 95 98 3408
11 17 18 19 22 54 56 70
71 72 74 79 80 98 99
3502 5 11 12 13 19 22 23
24 27 29 32 41 45 46 54
58 81 96 87 88 90 93 94
97 3602 3 7 8 9 11 17 20
32 36 37 38 39 41 42 45 47
48 56 58 68 70 75 76 77
79 80 83 86 87 92 3702
4 5 6 8 9 10 11 12 13 15
16 17 18 25 26 27 28 31
33 38 39 43 49 51 55 56
67 70 71 74 75 81 82 85
86 89 91 93 95 98 3802
3 6 8 12 13 14 18 19
20 21 22 23 29 35 36 38
52 53 54 55 56 58 62 63
66 69 70 74 79 81 84 86
92 97 99 3900 3 5 7 12
24 32 33 35 39 47 48 55
57 70 71 72 73 74 75
4006 13 17 18 22 24 26
27 30 35 36 37 39 41 47
48 52 55 58 60 68 70 74
75 76 97 4108 9 11 12 15
16 21 22 23 24 25 27 28
32 33 35 36 41 44 47 50
54 57 59 60 63 65 74 75
78 80 85 86 87 94 4206
10 11 12 24 30 33 37 45
49 59 65 76 77 81 82 88
89 90 91 96 98 4300 5
16 19 20 21 22 27 34 35
36 37 38 41 42 45 48 68
69 72 74 75 76 77 78 79
80 85 86 88 89 90 91 93
94 97 98 99 4400 1 4 5
7 8 9 11 13 15 16 18 22
24 26 29 31 35 36 38 46
48 53 60 62 63 66 67 69
71 75 76 77 78 82 83 87
88 89 90 4605 7 10 12 13
14 17 18 19 21 22 23 28
29 33 34 35 36 37 38 44
45 46 47 49 50 55 58 61
65 67 68 69 72 73 75 80
81 83 86 88 4703 6 7 10
11 13 15 16.

"భారీ విద్యుత్పరికరాల ఉత్పత్తి దేశానికి చాలా అవసరం"

డా. జాకిర్ హుసేన్ |ప్రసంగం

తిరుచ్చి, మే 2

ఇక్కడికి దగ్గరలోనే వున్న తిరుపెరుంబూర్‌లో భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ సంస్థ నిర్మిస్తున్న హైప్రెషర్ బాయిలర్ కర్మాగారానికి నిన్న ఉపరాష్ట్రపతి డా. జాకిర్ హుసేన్ |పారంభోత్సవము చేస్తూ సక్రమ విధానంలో విద్యుచ్ఛక్తి అభివృద్ధి జరిగితేనే భారతదేశం యితర పారిశ్రామిక దేశాల జాబితాలో చేరగలుగుతుందని అన్నారు.

పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి |పాణాధారమైనదని, చిన్నతరహా పరిశ్రమలలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికే |ప్రాధాన్యం అధిక |ప్రాధాన్యం యిచ్చిందని, దానికోసం హైడ్రోఎలక్ట్రిక్-థర్మల్ పవర్ ప్రాజెక్టులద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి జరుగుతువుందని, నాలుగో |పణాళికా ఇంకా యితర |పణాళికల అవసరాలను మనం దృష్టియందుంచుకోవాలని ఉపరాష్ట్రపతి ఉద్బోధించారు.

విద్యుచ్ఛక్తి పరికరాల కొరకు మన దేశం ఎగుమతులపై ఆధారపడి వుంటూ వచ్చింది; వాటికయ్యే ఖర్చును తగ్గించుకొని విదేశ మారకద్రవ్యంలో పొదుపు చేయడానికి |వస్తుతం భారీ విద్యుత్ పరికరాల నిర్మాణం కోసం కర్మాగారాలు నెలకొల్పుతున్నామని. వాటిలో బాయిలర్ స్టీము హైడ్రాలిక్ టర్బైనులు యింకా యితర భారీ విద్యుత్ యంత్రాలకోసం మనం కర్మాగారాలను ప్రారంభిస్తున్నామని డా. జాకిర్ హుసేన్ వివరించారు.

అంజలి-సికింద్రాబాద్

ఉదయం 10-30 గం.

బీస్ సాల్ బాద్

తా: వహీదా రెహమాన్, విశ్వజిత్.

నేటి రాత్రి

వరలక్ష్మి |ప్రొడక్షన్స్:

రక్త సంబంధం

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రేలంగి.

ప్రభాత్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

కొద్దిరోజులు మాత్రమే

—ఈస్ట్ ఇండియా విడుదల

నేటి రాత్రి

కిషోర్ సాహూస్:

పూనమ్ కి రాత్

(వయోజనులకు మాత్రమే)

తా: మనోజ్‌కుమార్ |శుముద్ ఘోష్ సందిని, శివ్‌కుమార్, రవీంద్రబెనర్జీ లాలేంద్రనాథ్, |ప్రవీణ్ చౌదరి, కిషోర్ సాహు.

నిర్మాణం, దర్శకత్వం: కిషోర్ సాహు

సంగీతం: సలీల్ చౌదరి

నౌరంగ్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

ఆటలు: 8-15, 6-30, 9-30.

మరియు

రీగల్ వరంగల్ — చిత్రలేఖ బీదర్

—విజయ రిలీజ్.

నేడే చూడండి

మాధవ పిక్చర్స్ వారి

పాండవ వనవాసము

దర్శకత్వం: K. కామేశ్వరరావు. నిర్మాత: A. S. R. ఆంజనేయులు

రాహత్ - ముషీరాబాద్ — రీగల్ - ఖైరాబాద్

|ప్రతిరోజు 2 ఆటలు:

—వాడి రిలీజ్.

నేడే చూడండి! — నేడే చూడండి!

ఈ సంవత్సరపు ఉత్తమ వినోదాన్నిచ్చే సాంఘిక గాథా చిత్రం

హైదరాబాద్ మూవీస్

కీలుబొమ్మలు

నిర్మాత: సి. యస్ రావు — నిర్మాత: పి. గంగాధర రావు

తా: జగ్గయ్య, జమున, గుమ్మడి, కన్నాంబ, రమణారెడ్డి, సూర్యకాంతం, చలం, వాసంతి.

సాగర్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

|ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30

లక్ష్మీ- వరంగల్

—వాడి రిలీజ్.

30 వ వారం
జగత్ - సైదాబాద్
వి.ఎన్ పిలిమ్స్
రామదాసు
ఆటలు: 5-30, 9-30.

16వ సంయుక్త వారం
జోహార్ ఫిల్మ్స్ వారి:
జోహార్, మహమూద్ నటించిన
గోవా
దా: మహమూద్, ఐ.యస్.జోహార్,
సిమి, సోనియా సహని.
దర్శకత్వం:
ఐ. యస్. జోహార్
సంగీతం:
కల్యాణ్‌జీ ఆనంద్‌జీ
రాయల్ - హైదరాబాద్
అంజలి - సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-30
—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

4వ సంయుక్త వారం
విజయా వారి:
సత్య
హరిశ్చంద్ర

నిర్మాత, దర్శకత్వం
కె. వి. రెడ్డి బి. ఎస్. సి. (ఆనర్స్)
అశోక్ - హైదరాబాద్
మినర్వా - సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-00, 9-30.
మరియు
మార్కండేయ వరంగల్ — మోహన్ నిజామాబాద్
సుందర్ - ఖమ్మంమెట్
—విజయ రిలీజ్.

4వ సంయుక్త వారం
ప్రతిపాట ఒకహిట్.....
విభూతి మిత్రాస్:
జీ చాహ్తా హై

తా: జాయ్‌ముఖర్జీ, రాజశ్రీ,
రాజేంద్రనాథ్, అచలసహదేవ్,
మోతీలాల్, నజీర్ హుస్సేన్,
జీవన్, శ్యామ, పూర్ణిమ.
దర్శకత్వం: విభూతిమిత్ర.
సంగీతం: కళ్యాణ్‌జీ-ఆనంద్‌జీ
బసంత్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
రఘువీర్ - వల్లభ్
-మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.

ఇందోర్‌లో అతుల్య ఘోష సభలో గోల

ఇందోర్, మే 2

ఇక్కడ ఒకబహిరంగసభలో ప్రసంగించ ప్రయత్నించిన అఖిల భారత కాంగ్రెసు కమిటీ లో శాధికారి అతుల్యఘోష్ మధ్యప్రదేశ్ హోం మంత్రి గౌతమ్‌శర్మను సభికులు గేలిచేసి గందరగోళపరచి నారి ఉపన్యాసాల సాగనివ్వలేదు.

ఇందోర్‌నగర్ ఆహార పరిస్థితిని శ్రీ శర్మ వివరించ ప్రయత్నించగా ఆతని ప్రయత్నాన్ని సభికులు గోలచేసి వ్యర్థంచేశారు. ప్రభుత్వం వివిధ ఆహార ధాన్యాలకు ధరల నిర్ణయించినప్పటి నుండి గత వరిరోజులుగా ఈ పట్టణంలో గోధుమలు దొరకడము లేదట.

దీనిపై అతుల్యఘోష్ మైక్ ముందుకు వచ్చి ప్రసంగించ ప్రయత్నించారు. కాని ఆతని ప్రయత్నాన్ని గూడా ప్రజలు సాగనివ్వలేదు. ఘోష్ తమకు ఇట్టి సంఘటనలు సామాన్యమేనని ఎన్నింటినో చవిచూచామని పూర్తి రాత్రియైనా అక్కడే కూర్చొని తమ ఉపన్యాసాన్ని ముగించిగాని పోమని కూర్చున్నారు. దీనిపై సభికులు రెండాలేచిపోసాగారు, ఘోష్‌ను సన్మానించడానికి ఈ సభను నగర కాంగ్రెసు కమిటి ఏర్పాటు చేసింది.

గోలచేసేవారు వెళ్ళిపోగా తుంపరగా వర్షము పడుతున్నా కొందరు ఉండి వీరి ఉపన్యాసాన్ని విన్నారు.

ప్రజలను ఆయత్తం చేయడానికి సభలు ప్రదర్శనలు

పి. యస్ పి. జాతీయ కార్యాచరణ కమిటీ ఆదేశం

న్యూఢిల్లీ, మే 2

పాకిస్తాన్ దురాక్రమణను ఎదుర్కొడానికి దేశప్రజలను సర్వ సన్నద్ధము చేసేందుకు దేశం నలుమూలలా సభలు ఊరేగింపులు ప్రదర్శనలు జరుపవలసిందని పి. యస్. పి. జాతీయకార్యాచరణ సమితి తన పార్టీ యూనిట్లకు ఆదేశం ఇచ్చింది. భారత ప్రభుత్వం పాకిస్తాన్ మన భూభాగాన్ని ఖాళీ చేయందే ఎలాంటి రాజీ ఒప్పందానికి రాకుండా వుండేందుకు ప్రభుత్వాన్ని ప్రజలు కోరాలని ఈ సమితి ప్రకటించింది:

ఈపార్టీ సమావేశానికి శ్రీ హెచ్. వి. కామత్; శ్రీ ఎస్. ఎన్. ద్వివేది, శ్రీనాథ్‌పాయ్ ఇంకా యితర పార్టీ నాయకులు హాజరయ్యారు.

.....

బర్మాలో 168 మంది బౌద్ధ భిక్షువుల అరెస్టు

రంగూన్, మే 2

ఏప్రిల్ 29, 30 తేదీల్లో బర్మా పోలీసులు 180 మంది బౌద్ధ భిక్షువులను, 77 మంది తదితరులను అరెస్టు చేశారు.

నేపాల్‌కు బ్రిటన్, అమెరికాల మిలిటరీ సహాయం

ఖాట్మండూ, మే 2

రెండు ఇంజనులుకల మూడు మిలిటరీ విమానాలను బ్రిటిష్ సహాయ కార్యక్రమంకింద నేపాల్‌కు ఇవ్వబడ్డాయి.

నేపాల్ రక్షణశాఖలో విమాన భాగం లేనేలేదు.

నిన్న కొంత సైనిక సహాయం అందింది. అందులో మందుగుండు సామాను కూడా వుంది. మిగతా సామాగ్రి మరో రెండుదినాల్లో వస్తుంది. అమెరికా కూడా యుద్ధ సమయంలో పనికివచ్చే హాస్పిటలు సామానులు పంపింది.

— —

అంతర్జాతీయ విద్యార్థుల హాస్టలు

పబ్లిక్ వర్క్స్ మంత్రిచే శంకుస్థాపన

హైదరాబాద్, మే 2

ఇక్కడ పోషకాహార పరిశోధనా ప్రయోగశాలవద్ద అంతర్జాతీయ విద్యార్థుల హాస్టలుకు నిన్న పబ్లిక్ వర్క్స్ మంత్రి ఎ. సి. సుబ్బారెడ్డి శంకుస్థాపన చేశారు. రు. 2.5 లక్షలతో నిర్మింపబడే ఈ హాస్టలులో ఆగ్నేయాసియా దేశాల 25 మంది వైద్య విద్యార్థులకు స్కాలర్లకు వసతి సౌకర్యాన్ని కల్గిస్తుంది ఈ లేబొరేటరీలో ప్రతి సంవత్సరం పోషకాహారపు సర్టిఫికేట్ కోర్సు నిర్వహింపబడుతుంది. ఈ సంవత్సరాంతంలోగా హాస్టలు నిర్మాణం పూర్తి కాగలదు.

—....

రష్యా, అఫ్గానిస్తాన్ దేశాల మధ్య సాన్నిహిత్యం

మాస్కో, మే 2

ఆర్థిక సాంకేతిక సహకారాన్ని పెంపొందించుకొనుటకు రష్యా, ఆఫ్గానిస్తాన్ దేశాలు అంగీకరించాయని ఇక్కడ పదిరోజులపాటు కొనసాగిన సంప్రదింపుల తర్వాత విడుదల చేయబడిన సంయుక్త ప్రకటనలో పేర్కొనబడినది.

అఫ్గాన్ ప్రభుత్వ అధిపతి డాక్టర్ మహ్మద్ యూసుఫ్ సోవియటు అధికారులు ఈ సంప్రదింపుల జరిపారు. సోవియటు ప్రభుత్వం అఫ్గానిస్తాన్‌కు సాంకేతిక నిపుణుల పంపడానికి పాంజ్ అము నదీజలాల సమష్టిగా ఉపయోగించడానికి ఈ సంప్రదింపులలో అంగీకరింపబడినది. అఫ్గానిస్తాన్‌ను దర్శించడానికి సోవియటు ప్రధాని కోసిగిన్ అంగీకరించాడు.

రాష్ట్రప్రభుత్వం జూన్‌లోగా కార్మికుల కోరికలను తీర్చాలి

లేనిచో నిరాహారదీక్ష

బూనుతానని శ్రీ ఎస్. బి. గిరి ప్రకటన

హైదరాబాదు, మే 2

మేడేసందర్భాన నిన్న రాష్ట్ర మజ్దూర్ -సంఘఆధ్వర్యాన నాలుగు వేల కార్మికులు హాజరైన ఒక మహాసభ రఘునాథ్‌బాఘ్‌లో జరిగింది. ఈ సభలో కార్మికులు మన సరిహద్దులోని పవిత్ర భూభాగంపై జరుగుతున్న దురాక్రమణను ఏ త్యాగానికైనా నిలిచి, ఎదిరించి తొలగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

దేశంలో కార్మికుల స్థితిగతుల అభివృద్ధి జాతీయవేతన విధాన నిర్మాణం నిరుద్యోగ నిర్మూలన, నిరుద్యోగులకు జాతీయవేతనం లభించాలని, కార్మికులకు సాంఘీకభద్రత- సమానతచేకూరాలని తీర్మానాలు చేయబడ్డాయి.

బ్రహ్మాండమైన కార్మికుల ఊరేగింపుతో మింట్ కాంపౌండ్ నుండి, మరొకటి వాటర్‌వర్క్స్ శాఖనుండి బయలుదేరింది. ఈ ఊరేగింపుకు ముందు అలంకరించబడ్డ ఒంటెలు, గుర్రాలు వున్నాయి. సైకిళ్ళపై నినాదాల అట్టలుపట్టుకొని కార్మికులు కొందరు ఊరేగింపులో వున్నారు. ఈ ఊరేగింపు రఘునాథ్‌బాఘ్‌దగ్గర సభగా విడిపోయింది.

హింద్‌మజ్దూర్ సభ ఉపాధ్యక్షులు శ్రీ బి. యస్. మహదేవ్‌సింగ్ అధ్యక్షతన ఈసభ ప్రారంభమైనది.

శ్రీయుతులు యస్. బి. గిరి, రాజమల్లు, భావనాచారి ఉపన్యసించారు.

కార్మికులహక్కులను రాష్ట్రప్రభుత్వము విస్మరిస్తూవుందని, తానుఇచ్చిన హామీలను పాటించి వచ్చే జూన్‌లోగా కార్మికుల డిమాండులను పరిష్కరిస్తే మంచిదని. లేనిపక్షంలో తాను నిరాహారదీక్ష పూనవలసి వస్తుందని శ్రీ యస్. బి. గిరి ప్రసంగిస్తూ అన్నారు.

కాంగ్రెసు యమ్. ఎల్. ఎ. శ్రీ రాజమల్లు ఉపన్యసిస్తూ తాను మజ్దూర్ సంఘ్‌సభలో ప్రసంగిస్తున్నందుకు కారణం ఈ మజ్దూర్ సంఘ్ ఏ రాజకీయాలతో సంబంధం లేనట్టిది కావడంవల్లనే నని, కార్మికులహక్కుల రాజకీయాల పక్షమేయం లేకుండా పోరాడుతున్న మజ్దూర్ సంఘ్‌ని ఆయన అభినందించారు.

ఆ తర్వాత శ్రీ మహదేవ్‌సింగ్ అధ్యక్షోపన్యాసం ఇస్తూ ప్రభుత్వం ప్రజలపై విశ్వాసంవుంచి, దురాక్రమణదారులను వెనక్కి గొంటివేయగలుగుతుందని ఆయనఅన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కార్మికులు దక్షిణంలో చెలరేగిన భాషాఅల్లరులలో పాల్గొనకుండా వ్రశాంతంగా వున్నందుకు వారిని ఆయన అభినందించారు. ప్రభుత్వం కార్మికులపట్ల పక్షపాతవైఖరిని అవలంబిస్తూవుందని, రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డు వైర్మన్ బి.యన్.టి.యు.సి.కి సుముఖంగా వుంటూ పక్షపాతం అవలంబిస్తున్నందుకు విరుద్ధంగా తమసంఘ్ త్వరలోనే ఆందోళన జరుపబోతుందని శ్రీ సింగ్ వెల్లడించారు.

డల్లస్ టెన్నిస్ టోర్నమెంటు

సెమి ఫైనల్స్‌లో కృష్ణన్ ఓటమి

డల్లస్, మే 2

గత రాత్రి ఇక్కడ జరిగిన డల్లస్ అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంటు సెమీ ఫైనల్ మ్యాచ్ ప్రముఖ భారతీయ ఆటగాడు రామనాథన్-కృష్ణన్‌ను క్లిప్ రిచే (డల్లస్) ఓడించాడు. స్కోరు: 2-6, 6-3, 8-6 రిచే వయస్సు 18 సంవత్సరాలు మాత్రమే.

అయితే డబుల్స్ మ్యాచ్ లో కృష్ణన్, రన్ హోల్మెర్గ్ (డల్లస్)తో కలిసి రిచే, టెన్నిస్ రాల్స్ స్టన్‌లను 6-4, 6-2 స్కోరుతో ఓడించాడు.

నాలుగురోజుల క్రితమే కృష్ణన్ రిచేను ఓడించి రివర్‌సిడ్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్న విషయం నాతకులకు విదితమే.

....—

పరుగు పందాలు

"ఆర్టీ" సెంటర్‌కు చాంపియన్‌షిప్

హైదరాబాదు, మే 2

సికింద్రాబాదు జంఖానా మైదానం నుంచి హైదరాబాదు నిజాం కళాశాల వరకు నేడు పురుషులకు రోడ్డు పందెం జరిగింది. 10 మంది క్రీడాకారులు దీనిలో పాల్గొన్నారు. 'ఆర్టీ' సెంటర్ 25 పాయింట్లు సాధించి టీమ్ చాంపియన్‌షిప్ గెలుచుకున్నది.

రాణిగంజ్ వంతెననుంచి నిజాం కళాశాలవరకు బాలురకు మిత్రం కూడా రోడ్డు పందెం జరిగింది. దీనిలో 15 మంది అభ్యర్థులు పాల్గొన్నారు.

ఈ టోర్నమెంటులో పాల్గొన్న అభ్యర్థులందరిలోకి చిన్నవాడైన ఖమర్ అహమద్‌కు ప్రత్యేక బహుమతి ఇచ్చారు.

జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అహమద్ మొహియొద్దిన్ సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీమతి వి. కె. ధగే బహుమానప్రదానం చేశారు.

.....

నగరంలో టెన్నికాయిట్ పోటీలు

ప్రథమ జాతీయ టెన్నికాయిట్ చాంపియన్‌షిప్ పోటీలు యీనెల 22వ తేదీవరకు ఇక్కడ జరుగుతాయి. ఎంట్రీలను 10వ తేదీవరకు స్వీకరిస్తారు. అఖిలభారత టెన్నికాయిట్ సమాఖ్య ప్రధానకార్యదర్శి నేడు యీ విషయాలు తెలుపుతూ యిక్కడ ఒక ప్రకటన చేశారు.

—....

మహిళల జూనియర్ జాతీయ హాకీ పోటీలు

లక్నోలో 29న ప్రారంభం

లక్నో, మే 2

మహిళల జూనియర్ జాతీయ హాకీ చాంపియన్‌షిప్ పోటీలు యిక్కడ యీనెల 29వ తేదిన ప్రారంభమవుతాయని అఖిలభారత మహిళల హాకీ సంఘము అధ్యక్షురాలు యిక్కడ నిన్న తెలియజేశారు.

ఈ టోర్నమెంటు నిర్వహణార్థం ఒక కమిటీ స్థాపించబడిందనీ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిణి శ్రీమతి సుచేతాకృపలానీ ఈ సంఘం ప్రధాన పోషకురాలుగా, మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్త పోషకులుగా వుంటారనీ ఆమె తెలియ చేశారు.

టోర్నమెంటుకు ఇట్ల పంపవలసిందిగా సంఘము అనుబంధ సంస్థలన్నింటినీ కోరినట్లు ఆమె చెప్పారు.

—....

వచ్చే 30 సంవత్సరాల్లో మానవాళి వినాశనం

లేదా అణ్వస్త్రాల పోటీ అంతం అని లోహియా జోస్యం

బొంబాయి, మే 2

వచ్చే 30 సంవత్సరాల్లో ఈ నాగరికత నశించనైనా నశిస్తుంది; లేదా అణ్వస్త్రాల తయారీ అంతరించనైనా అంతరిస్తుందని సోషలిస్టు నాయకుడు శ్రీ లోహియా జోస్యం చెప్పారు.

హింద్‌మజ్దూర్ పంచాయతీ అధ్వర్యాన మధ్య బొంబాయిలో జరిగిన మేడేసభలో నిన్న శ్రీ లోహియా ప్రసంగిస్తూ రెండురాజ్య కూటాల మధ్య ఏర్పడిన అనుమానాల ఫలితంగా పిచ్చిగా అణ్వాయుధఉత్పత్తి సాగుతుందని అన్నారు.

ఈ పోటీలో అమెరికా, రష్యా రెండూ తమ ఉద్దేశాలనే విస్మరించాయని, ఆ ఆయుధాల విధ్వంసశక్తివల్ల యుద్ధానంతరం గెలిచినవాడు, ఓడిపోయినవాడు అనేవాడే వుండడని, మొత్తం మానవాళి నశించిపోయి, ఎవరిపైనో రాజ్యం చేయాలనే ఆశయానికే అర్థంలేకుండా పోతుందని అన్నారు.

....

అఖిలభారత హిందూ మహాసభ

కలకత్తా, మే 2

అఖిల భారత హిందూ మహాసభ కార్యదర్శి ప్రజ్ నారాయణ్ ప్రభృతులు మహాసభ అధ్యక్షులు నిత్యనారాయణ బెనర్జీ నామినేట్ చేశాడు.

శ్రీమతి అరుణాసఫలీకి లెనిన్ శాంతి బహుమానం

మాస్కో, మే 2

లెనిన్ శాంతిబహుమానం పొందిన శ్రీమతి అరుణాసఫలి చిత్రాన్ని నిన్న సోవియట్ వార్తాపత్రికలు ప్రముఖంగా ప్రకటించాయి. ఆమె ప్రపంచ శాంతికి అవిరళకృషి చేస్తూవుందని ఈ పత్రికలు అభివర్ణించాయి.

1964 సంవత్సరపు లెనిన్ బహుమానాలు పొందినవారిలో స్పెయిన్ కవిరాఫెల్ అల్బర్టీ, జపాన్ కార్మిక సంఘనాయకుడు కీరూటా, బ్రిటన్ దేశస్థుడగు పత్రికా రచయిత గోర్డన్ కాఫర్ వున్నారు. వీరి చిత్రాలని కూడా ఆ వార్తాపత్రికలు ప్రకటించాయి.

.....

కర్నాటకసంగీత ప్రముఖుని మృతి

తిరువనంతపురం, మే 2

కర్నాటకసంగీతప్రముఖుడు, సంగీత కళాశాల ప్రిన్సిపాలుఅయిన శ్రీ జి. యన్. బాలసుబ్రహ్మణ్యం తన 54 వ ఏట నిన్న ఉదయం చనిపోయారు.

— —

నూనె గనులకోసం అన్వేషణ

ఇరాన్ సముద్రతీర ప్రాంతమందు ప్రారంభమవుతుందని హుమాయూన్ కబీర్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 2

ఇరాన్ సముద్రతీర ప్రాంతములందు ఒక నెలలోగా భారత ఇంజనీర్లు నూనెకొరకు అన్వేషణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని డ్రిల్లింగును చేపట్టుతారని పెట్రోలియం రసాయనిక శాఖ మంత్రి హుమాయూన్ కబీర్ నిన్న లోకసభలో తెలిపారు.

ఈ తీర ప్రాంతంలో సాలీనా 15 నుండి 20 మిలియన్ టన్నుల నూనెను వెలికి తీయవచ్చని అంచనా వేయబడిందన్నారు. 1966 జనవరినుండి కొచ్చిన్ నూనె శుద్ధి కర్మాగారం పనిచేస్తుందని చెప్పారు.

కాంబేవద్ద గూడా కొంత ఇంధన తైలం దొరకగలదని యు. పి. లోని మోహాండ్ వద్ద నూనె దొరికే అవకాశాలు కన్పిస్తున్నాయని కావేరీ ప్రాంతం మరియు రాజస్థాన్‌లలో నూనెకొరకు అన్వేషణ జరుగుతున్నదని ప్రొఫెసర్ కబీర్ వివరించారు. ఖనిజ వాయువు వినియోగానికిగూడా ప్రయత్నం జరుగుతున్నదని చెప్పారు.

— —

భాష జాతీయతకు చిహ్నం

అందుచేత మనకు జాతీయభాష కావాలని సుశీలానయ్యర్

తిరుపతి, మే 2

జాతీయతకు భాష ఒక చిహ్నం కాబట్టి జాతీయత దృష్ట్యా మనకొక జాతీయ భాష కావాలని డాక్టర్ సుశీలానయ్యర్ ఇక్కడ అన్నారు.

ఏప్రిల్ 30 వ తేదిన ఇక్కడ ఒక ఖాదీ గ్రామీణ పరిశ్రమల ప్రదర్శనను ప్రారంభిస్తూ జాతీయ భాష ప్రజలను మరింత సమైక్యపరచేదిగా వుండాలని అన్నారు.

తాను ఇంగ్లండులో వున్నపుడు తోటి భారతీయులతో తాను ఇంగ్లీషులో మాట్లాడుతూంటే దగ్గర నేవున్న జర్మన్ మిత్రులు మీకుఒక జాతీయభాష లేదాఅని అడిగిన ఘటనను ఉదాహరించి, కాబట్టి జాతీయ భాష అవసరం ఎంతైనా వుందని అన్నారు.

ప్రస్తుతం భారత దేశం త్రిభాషా సూత్రాన్ని అమలు పరచవచ్చునని చెప్పారు.

అంతకుముందు ఖాదీ ప్రాముఖ్యత మహాత్మా గాంధి యొక్క సిద్ధాంతాన్ని గురించి ప్రబోధించారు.

.....

ఈఏటి ఖరీఫ్-రాబీ పంటలు

బాగా పండాయని కేంద్ర ఆహార మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 2

పెక్కుకరీతుల వ్యవసాయ ఉత్పత్తి విషయంలో 1964-65 ప్రాధాన్యం వహిస్తున్నదని లోకసభలో కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

పెక్కుసంవత్సరాల ఖరీఫ్ మరియు రాబీపంట పెరిగిందనివీరన్నారు. గడిచి కొన్ని సంవత్సరాలలో ఖరీఫ్ పంట బాగా పండితే రాబీ పంట పండకపోవడం రాబీ పంటపండితే ఖరీఫ్ పంట సరిగా పండకపోవడం జరుగుతుండేదని ఈ ఏడు రెండు పంటలు బాగానే పండాయని సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ తడవ బియ్యం, జొన్నలు, సజ్జలు మొదలగు కాయధాన్యాలు బాగానే పండాయని గత సంవత్సరంకన్నా వీని ఉత్పత్తి అధికంగా ఉన్నదని వివరించారు.

ఆరేడు ఏళ్ళలో ఆంధ్రప్రదేశు గ్రామాలన్నింటికి విద్యుచ్ఛక్తి

ముఖ్యమంత్రి వెల్లడి

వరంగల్, మే 2

వచ్చే ఆరేడు సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాలన్నింటికి విద్యుచ్ఛక్తి లభిస్తుందని, ఆ విద్యుచ్ఛక్తిని ప్రజలు ఉత్పత్తి కార్యకలాపాలకు వినియోగించుకోగలుగుతారని మొన్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

నాలుగో ప్రణాళికలో విద్యుచ్ఛక్తి అభివృద్ధికోసం రెండు వందల కోట్ల రూపాలు కేటాయించబడ్డాయని ఆయన వెల్లడించారు.

చిట్యాల్‌లో పంచాయత్ భవనాలకు శంకుస్థాపన చేస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి చిన్నతరహా నీటి సరఫరా కార్యక్రమంలో విద్యుచ్ఛక్తి అభివృద్ధికి ప్రాముఖ్యత ఇచ్చామని వారు చెప్పారు.

తెలంగాణలాంటి వెనుకబడ్డ ప్రాంతములోని గ్రామాలలో త్రాగే నీరు కోసం బావులు నిర్మిస్తామని, ఆబావుల నిర్మాణం కోసము ప్రజలు ఆరోపతు పెట్టబడిని భరిస్తే ప్రభుత్వము బావుల త్రవ్వకం త్రవ్వకము ప్రారంభిస్తుందని దీనికోసము ప్రజలు ముందుకు రావలసిందని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

— —

రాష్ట్ర వర్కింగు జర్నలిస్టులయూనియన్

నూత్న సంవత్సరానికి అధ్యక్షుడుగా శ్రీ బి. నాగేశ్వరరావు ఎన్నిక.

(మా విలేఖరి)

హైదరాబాదు. మే 2

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘ సర్వసభ్య సమావేశములో నేడు శ్రీ బి. నాగేశ్వరరావు 1965-66 సంవత్సరానికి ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ రఘునందనరావు ఉపాధ్యక్షుడుగాను, శ్రీ వరదాచారి కార్యదర్శిగాను, శ్రీయుతులు ఎ. వెంకటేశ్వరరావు, రామారావులు సహాయ కార్యదర్శులుగాన; శ్రీ సి. హెచ్. ఆచార్య కోశాధికారిగాను, శ్రీయుతులు: వి. పాపయ్య, సరసి హోరావు, సారంగపాణి, మహదేవన్, శేషాద్రి, గోపాలకృష్ణ, చంద్రశేఖర్, షరీఫ్ అల్లమ్, గోపాలకృష్ణరావులు కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకోబడ్డారు. పై ఎన్నికలన్నీ ఏకగ్రీవముగా జరిగాయి.

... .

గూడూరులో కొత్త కళాశాలకు విరాళం

హైదరాబాదు, మే 2

నెల్లూరుజిల్లా గూడూరులో ఒక కళాశాల స్థాపించేందుకుగాను రు. 3,02,116 ల నిధిని ప్రోగుచేసి ముఖ్యమంత్రికినిన్న ప్రతినిధివర్గం సమర్పించింది.

ఈ ప్రతినిధివర్గంలో అనం సంజీవ రెడ్డి, ఎస్. వి. కృష్ణారెడ్డి, పి. వి. రాఘవరెడ్డి ఉన్నారు.

ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొంటుందని ముఖ్యమంత్రి అన్నారని తెలుస్తూంది.

ప్రకటన

ఇందుమూలముగా మంత్రిరాములు (పశుసంవర్ధ్యయ్య, నివాసం ఇస్మాయిల్ ఖాన్ పేట్)కు తెలియతేయునది ఇది కదా- నీవు మా అమ్మాయి జనాబాయిని వివాహమాడి కొన్నాళ్లు గడిచిన అనంతరం ఐదు సంవత్సరాలుగా ఆమెను విడిచిఉంటున్నావు. నీవు ఏలుకొనేది లేనిది ఎట్టివైనమూ తెలియరావడంలేదు. కావున ఈప్రకటన వెలువడిన 15 దినములలోపల నీవు వచ్చి మా అమ్మాయిని తోలుకువెళ్ళినచో సరి, లేకున్నచో ఈ వివాహము రద్దు అయినట్లు, వేరొక వివాహము జరిపించగలము. గమనించునది.

ఇట్లు

చిలువరి నారాయణ

బోయిగూడా, సికింద్రాబాద్

నేటి రాత్రి
జి. ఆర్. పిక్చర్స్:
అదృశ్య
హంతకుడు
సంగీతం;
కె. వి. మహదేవన్ మరియు టి. వి. రాజు
కమల్ — హైదరాబాద్ రాజేశ్వర్ — సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-00, 9-30.
మరియు
రాధాకృష్ణ - మహబూబ్‌నగర్
—ప్రమోది పిక్చర్స్ రిలీజ్.

4 రోజుల మాత్రమే
సామురాయ్
పైరేట్
(ఈస్టుమన్ కలర్) (టోహోస్కోప్)

తా: తోషిరా, మిఫ్యూన్,
కుమిమిజో.
ప్యాలెస్ - హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
కొద్ది రోజులు మాత్రమే
—హన్స్ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి!

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ఎన్. ఎ. టి. ప్రొడక్షన్స్
మన్నధ్ మైథలాజికల్ పిక్చర్
* సీతారామకల్యాణం *
(తెలుగు)
తారలు :- ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, గమ్మడి, నాగయ్య, కాంతారావు.
రాబోవు మార్పు:
ప్రభాత్ - హైదరాబాద్

బోటు ప్రమాదాల నివారణకు గట్టి చర్యలు

మేడేనాడు జరిగిన సమావేశంలో మంత్రిమండలి నిర్ణయం

హైదరాబాద్, మే 2

నిన్న రాజధానిలో జరిగిన మంత్రిమండలి సమావేశములో యిటీవల అనేక మరణాలకు కారణమయిన బోటుప్రమాదాలను గురించి చర్చించింది.

బోట్లకు లైసన్సు యివ్వటము గురించిన నిబంధనలను చాలా కచ్చితంగా అమలు పరచి, యెటునంటి అలసత్వానికి తావు ఇవ్వరాదని, బోట్లలో ప్రజలు ఎక్కేటపుడు పోలీసుబందోబస్తు కంట్రోలు విధిగా వుండాలని, బోట్లు బయలుదేరేముందు బోట్లను తనిఖీ చేయాలని, యెంత మంది యెక్కడానికి అర్హతలో వీలుంది, యెంతమంది ఎక్కుతున్నారు అనే విషయాలను గట్టిగా అజ్మాయిషీ చేయాలని నిర్ణయించారు. లైసెన్సు ఇచ్చిన ప్రతీ బోటులోనూ ప్రమాద పరిస్థితులలో ప్రాణరక్షణ చేసుకొనే వస్తువుల ఏర్పాటు ఉండాలని కూడా నిర్ణయించారు.

ఈవిధంగా రాష్ట్రంలో అందుకు సంబంధించిన అధికారులందరికీ వివరమైన సూచనలు జారీచేయబడతాయని ఒక అధికార ప్రతినిధి చెప్పారు.

ఆటల విషయంలో రాష్ట్రములోని రెండు ప్రాంతాలలో చట్టాలను సమన్వయంచేసి ఒకే చట్టాన్ని తయారు చేయాలని అందుకు సంబంధించిన బిల్లును వచ్చే శాసనసభ సమావేశములో ప్రతిపాదించాలని నిర్ణయించారు. ఈ చట్టంలో కొన్ని కొన్ని రకాల జూదాలపై పరిమితులు నువిధించటం జరుగుతుంది. రాష్ట్రములో పెరిగిపోతున్న జూదం ఆటలను అదుపులో పెట్టడానికి ఈ చట్టం ఉద్దేశింపబడింది

800 మంది ఎక్సైజు కంట్రాక్టర్లు ప్రభుత్వానికి ఇవ్వాలిసిన 90 వేల రూపాయలు యివ్వనందువల్ల అవి పారు బాకీలుగాభావించి, రద్దుచేశారు.

ప్రభుత్వ పరిశ్రమల వాణిజ్యశాఖను పునర్వ్యవస్థీకరించే ఒకపథకాన్ని కాబినెట్ ఆమోదించింది.

ఏలఅయిదు సంవత్సరాల పాటు హెవీ ట్రిక్కల్సు సిథటిక్ డగ్ ఫ్యాక్టరీ, తదితర కొత్త పరిశ్రమలన్నిటివద్దనుంచి సగం భూమి పన్ను మాత్రమే వసూలు చేయాలని నిర్ణయించింది.

హౌసింగు బోర్డు అధ్యక్షుని జీతము యెంత ఉండాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం చేయటానికి కాబినెట్ అందుకు సంబంధించిన ఒక చట్టానికి సవరణను ఆమోదించింది.

వ్యవసాయ కార్యక్రమాలకు దిర్ఘకాల ఋణాలివ్వటానికి రాష్ట్రంలోని సహకార బ్యాంకులకు స్థోమతకలిగించటానికి గాను వాటి పేరాకాపిటల్‌లో ప్రభుత్వం 28 లక్షలు పెట్టుబడి పెట్టడాన్ని కూడా మంత్రి మండలి ఆమోదించింది.

తూర్పుగోదావరి జిల్లాలోని రెండు పంచదార ఫ్యాక్టరీలకు కొన్ని రాయితీలను కూడా మంజూరు చేసింది.

ఆంధ్ర షుగర్సువారు నిర్మించనున్న యెరువుల ఫ్యాక్టరీకోసమై 1000 ఎకరాల అడవిని, ఆటవీశాఖ పర్యవేక్షణ నుంచితొలగించాలని, న్యూఢిల్లీవనిశా మండలికి అయిదువేల రూపాయలు విరాళం యివ్వాలని కూడా మంత్రి మండలి నిర్ణయించింది.

... .

దేశంలో ఎరువుల ఉత్పత్తి

న్యూఢిల్లీ, మే 2

నామరూప్‌లో 1967 లో ప్రారంభంకానున్న ఎరువుల ఫ్యాక్టరీలో సంవత్సరానికి 45 వేల టన్నుల నత్రజన ఎరువు తయారవుతుంది.

గోరఖపూర్‌లోని ఎరువుల కర్మాగారం కూడా 1967 పూర్వార్ధ భాగంలో ఉత్పత్తి ప్రారంభిస్తుంది. సంవత్సరానికి 80 వేల టన్నుల నత్రజని ఎరువులు తయారుచేస్తుంది.

——

గోదావరిపై రోడ్డు బిడ్జి కొరకు నిరాహార దీక్ష

రాజమండ్రి, మే 2

రాజమండ్రి వద్ద గోదావరిపై నిర్మించే రెండవరైలు బిడ్జివెంట రోడ్డు బిడ్జిని గూడ నిర్మించాలని కోరుతూ 24 సంవత్సరాల యువకుడు మరువాడ రామమోహన్ నిన్నటి నుండి కాలనిర్ణయం లేని నిరాహార దీక్షను బూనాడు.

మరో ఇద్దరు గూడా సానుభూతి పూర్వకంగా 24 గంటల నిరసనదీక్షను బూనారు.